ప్రజాశక్తి

శనివారం 16 డిసెంబర్ 2023

5

అల్లూరి సీతారామరాజు

విద్యార్థులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి హుకుంపేట:-ప్రభుత్వం సరఫరా చేసిన రగులను శుక్రవారం విద్యార్థులకు డిప్యూటీ హెచ్ఎం సారే శివప్రసాద్,. డిప్యూటీ వార్డెన్ సింగోయి కొండన్న పంపిణీ చేపట్టారు. మండలంలోని సూకూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలోని ప్రభుత్వం సరఫరా చేసిన రగులను 270 మందికి పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు.

పంపిణీ చేస్తున్న డిప్యూటీ హెచ్, వార్డెన్

పట్టువిడవని అంగన్‌వాడీలు

- కేంద్రాల తాళాలు పగులగొట్టడాన్ని అడ్డగింత
-నల్ల దుస్తులు, బ్యాడ్జీలతో నిరసనలు
-ఎక్కడికక్కడ కొనసాగిన ఆందోళనలు

అడ్డతీగలలో ఆందోళన చేపడుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా అంగన్‌వాడీలు చేపడుతున్న నిరసనలు శుక్రవారం నాల్గో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం, అధికారులు అంగన్‌వాడీలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయినప్పటికీ పట్టు వీడని అంగన్‌వాడీలు ఆందోళనలు కొనసాగించారు.

పాడేరు: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటి చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందర్‌రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాల్గవ రోజు కొనసాగింది. అంగన్వాడీల సమ్మెకు వివిధ ప్రజా సంఘాలు ప్రజల నుంచి విశేషంగా మద్దతు లభిస్తుంది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు కొనసాగిస్తున్న నిరసన దీక్ష శిబిరం వద్ద వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన అంగన్వాడీ వర్కర్లు నిరసన దీక్షలో పాల్గొన్నారు. నిరసన దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సిఐటియు ఇతర ప్రజా సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు మండల కేంద్రంలోని హైవే రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తక్షణమే సమస్య పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేపడతామని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షురాలు కే.కొండమ్మ మాట్లాడుతూ, ప్రస్తుత ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కే.సత్యవతి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

హుకుంపేటలో నల్ల రిబ్బన్ ధరించి ఆందోళన చేపడుతున్న అంగన్‌వాడీలు

ముంచింగిపుట్టు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. అంగన్వాడీలు నల్ల బ్యాడ్జీల ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. కనీస వేతనం 26,000 చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. బకాయి పడ్డ బిల్లులు తక్షణమే చెల్లించాలని నినాదాలు చేశారు.అనంతరం మండల ఎంపీడీవో కిరణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నాయకురాలు కౌసల్య, మండల అధ్యక్షురాలు విజయ, కార్యదర్శి ఈశ్వరి, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, అంగన్వాడి సంఘం గౌరవ అధ్యక్షులు సత్యవతి, అధ్యక్షులు పార్వతి, కార్యదర్శి ఎస్.ఈశ్వరమ్మ, అంగన్వాడీలు మౌలమ్మ సుజాత కాంతమ్మ పాల్గొన్నారు..

ముంచంగిపుట్టులో..

హుకుంపేట:స్థానిక మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) కార్యాలయ ఆవరణలో సమ్మె కొనసాగింది. ముఖానికి నల్ల రైబన్లు కట్టుకొని నిరసన తెలిపారు.ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు టి క్రిష్ణారావు, కే.రామారావు మాటాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల గొట్టడం దుర్మార్గమన్నారు. సమ్మె ను నీరుగార్చడానికి కుట్ర చేస్తుందన్నారు.అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు అప్పలకొండమ్మ, కృష్ణవేణి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రామారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

అనంతగిరి: తమ న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన దీక్ష శుక్రవారం నటితో నాలుగు రోజులకు చేరుకుంది ఈ దీక్ష కార్యక్రమంలో ఎంపీడీవో హర్షిత్ రాజ్యం సిడిపిఓ సంతోషం కుమారి సందర్శించి అంగనవాడిలా తాళాలు ఇవ్వాలని కార్యకర్తలకు బ్రతిమల్లపటికి ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని ముకుత కంఠంగా తెలిసి చెప్పారు అయితే కొన్నిచోట్ల పై అధికారుల ఒత్తిడిలో మేరకు సచివాలయం వెలుగు సిబ్బంది అంగన్వాడి తాలలు పగలగొట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ సక్సెస్ కాలేదు ప్రభుత్వం దిగొచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ నాయకురాలు సిసిఎస్, కళావతి పి, మంజుల పాల్గొన్నారు

విఆర్.పురం:అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లా అంగన్వాడీల సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా విఆర్.పురం మండల రేఖపల్లిలో అంగన్వాడీలు శుక్రవారం నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ అంగనవాడిల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకుంటే ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఎం.రాజేశ్వరి సున్నం రంగమ్మ, పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

కూనవరం : అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనకు శుక్రవారం సీపీఎం నాయకులు మద్దతు తెలియచేశారు. అనంతరం అంగన్వాడీలు మండలంలోని కూనవరం, టేకులబోరు గ్రామాల్లో భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అన్నపూర్ణ, లక్ష్మి ప్రసన్న, లలిత, అర్జమ్మ, సీఐటీయూ నాయకులు కొమరం పెంటయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

అడ్డతీగల : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బి.నిర్మల, బేబీ రాణి మాట్లాడారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఎంఆర్‌పిఎస్, తెలుగుదేశం నాయకులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం ఉదయం సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలు తీయడానికి ప్రయత్నిస్తే గ్రామస్తులు, అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు.

సీలేరు : జీకే వీధి మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జికె వీధి తహశీల్దారుకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.సత్యనారాయణ ఆధ్వర్యాన అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, ఎస్.అప్పల నరసింహ, దయా వెంకటి, జ్యోతి, భవాని, యశోద, కుమారి పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో..

రాజవొమ్మంగి : అంగన్వాడీలు శుక్రవారం నల్లచీరలు ధరించి స్థానిక ఎంపిడిఓ, తహాశీల్దార్ కార్యాలయాలు వద్ద నిరసన తెలిపారు. స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు కుంజం జగన్నాథం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, చర్చలకు పిలిచి బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, రమణి, సుందరమ్మ, సత్యవతి, రాజేశ్వరి, మంగా పాల్గొన్నారు.

కొయ్యూరు : మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట దీక్షలు చేస్తున్న అంగన్వాడీల శిబిరాన్ని టిడిపి నాయకులు ఎంవివి.ప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై అప్పలనాయుడు, యూనియన్ నాయకులు అచ్చియమ్మ, ముత్యాలమ్మ, అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టడాన్ని అడ్డుకున్న అంగన్వాడీలు

మారేడుమిల్లి : నాలుగవ రోజుకు సమ్మె సందర్భంగా అంగన్వాడీలు మండలంలో తాసిల్దార్ కార్యాలయం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మండలంలోని కత్రవాడ, పూజారి పాకలు అద్దరి వీధిలో అంగన్వాడి సెంటర్ల తాళాలను సచివాలయ మహిళా పోలీసు, పగలగొడుతుండగా అంగన్వాడీలందరూ అక్కడ చేరుకొని అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మారేడుమిల్లి పోలీస్ స్టేషన్లో సచివాలయం మహిళా పోలీస్, వాలంటీర్లపై ఫిర్యాదు చేశారు. మరో వైపు అంగన్వాడి దీక్షకు వెలుగు యానిమేటర్లు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మారేడుమిల్లి మండలం, వై రామవరం మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అరుణకుమారి

రాష్ట్రస్థాయి క్రీడల్లో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మారేడుమిల్లి

నరసరావుపేటలో ఈనెల 12, 13 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 67వ స్కూల్ గేమ్స్ (ఎస్‌జిఎఫ్)లో మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. అండర్-19 జావలిన్ త్రోలో మడకం నాగలక్ష్మి ప్రధమ స్థానం, అండర్ 17 విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో విందెల మౌనిక తృతీయస్థానం కైవసం చేసుకున్నారు. వీరి ఇరువురిని, వీరికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దూడ ప్రమోద్‌ను ప్రిన్సిపాల్ టి.అరుణ కుమారి, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి రంపచోడవరం

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులుబాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి వేరుచేసి, ఆంధ్రులకు రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఆయన అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ట్రైనీ డిటిడబ్ల్యూఓ తేజస్విని, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, గురుకుల ప్రిన్సిపాల్ ఎలిసా, పీహెచ్ఓ చిట్టిబాబు, ఐటీడీఏ ఏవో డిఎన్‌వి రమణ, పిఏఓ రాంబాబు, ఇఇ జి.డేవిడ్ రాజ్, ఎడబ్ల్యూఓలు రామ తులసి, ప్రసాద్, డిడి సూపర్డెంట్, సూపరింటెండెంట్ రమణ, బి. కిషోర్, ఎస్ఓ టి.మార్తమా, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రాజు, రాజారెడ్డి, నాగభూషణం, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీ పోరాటం

ఆశా వర్కర్ల 36 గంటల మహాధర్నా విజయవంతం

మాట్లాడుతున్న సిఐటియు రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ

ప్రజాశక్తి రంపచోడవరం

ఆశా కార్యకర్తల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకుంటే దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంపచోడవరం ఐటిడిఎ ఆవరణలో ఆశా కార్యకర్తలు గురు, శుక్రవారాల్లో చేపట్టిన 36 గంటల ధర్నా విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ చేస్తే రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. గిరి జాగృతి అసోసియేషన్ అధ్యక్షులు మోరి సింహాచలం, బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొరతం, ఈశ్వరరావు ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శాంతి రాజు, యూనియన్ నాయకులు కె రమణమ్మ, జయలక్ష్మి, కే రాధ, పేరుమాదేవి, ఎస్ మంగాదేవి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ సిరిమల్లె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు ఐటిడిఎ వద్ద ఆశా వర్కర్లు చేపట్టిన 36 గంటల ధర్నాలో రెండో రోజు శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొని మాట్లాడారు. ధర్నా శిబిరాన్ని టిడిపి, జనసేన, మహిళా సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మద్దతు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, వెంకటేశ్వరరావు, సురేష్, నరసింహారావు, జనసేన నాయకులు మడివి రాజు, రవి, దుర్గారావు, రమణమ్మ, కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ల నాయకులు రామరాజు, శ్రీపతి, గంగరాజు, వీరభద్రం, సూరమ్మ, ఐద్వా నాయకులు పద్మ, రంగమ్మ, వీరమ్మ, దారమ్మ, ఔట్సోర్సింగ్ సంఘం నాయకులు వీరయ్య, చంద్రమ్మ, రాజమణి, గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, సుబ్బారావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్

ఆశా వర్కర్ల ర్యాలీ.మానవహారం...

పాడేరు : తమకు కనీస వేతనం రూ.26000 చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఐటిడిఏ ఎదుట ఆశా వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యూలు చేపట్టిన 36 గంటల మహా ధర్నా రెండవ రోజు శుక్రవారం కొనసాగింది. అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యూలు ఈ ఆందోళన కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ మహా ధర్నాలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పాడేరులో భారీ ర్యాలీ, అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సన్నిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుందర్రావు, సిహెచ్‌డబ్ల్యుల ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై.మంగమ్మ మాట్లాడుతూ,ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం అలక్ష్యం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు పార్వతీ, దాసమ్మ, లక్ష్మి, సుమారు 500 మంది ఆశా వర్కర్లు సిహెచ్ డబ్ల్యూ పాల్గొన్నారు.

పాడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశాలు, సిహెచ్‌డబ్ల్యులు

మాట్లాడుతున్న చింతూరు ఐటిడిఎ పిఒ చైతన్య

అవకతవకలు లేకుండా ధాన్యం కొనుగోలు

- ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య

ప్రజాశక్తి-చింతూరు

ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని సంబంధిత అధికారులను చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య ఆదేశించారు. చింతూరు మండలం పెగ పంచాయతీ, అల్లిగుడెం గ్రామంలో ధాన్యం కొనుగోలుపై అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన సమావేశంలో పిఒ పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఒక క్వింటాల్ వరికి రూ.2183 గిట్టుబాటు ధర నిర్ణయించబడిందని తెలిపారు. ధాన్యంను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని హితవుపలికారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే సదరు రైతుకు అందుకు సంబంధించిన రసీదు అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా ఇవ్వబడుతుంది. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకవతలకు అవకాశం లేకుండా తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారికి సూచించారు. పేగ సర్పంచ్ చంద్రయ్య, అల్లిగుడేం గ్రామస్థులు గ్రామ సమస్యలను ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురావటం జరిగినది. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని పిఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల అగ్రికల్చర్ అధికారి, చింతూరు ఎస్సై శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మండలంలోని దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల మధ్య రామన్న వలస జంక్షన్ సమీపంలో శుక్రవారం ఉదయం ఓ కారు ప్రమాదానికి గురైంది. మారేడుమిల్లి పర్యటకానికి వచ్చి తిరుగు ప్రయాణంలో సున్నంపాడు గ్రామ సమీపం రామన్నవలస జంక్షన్ వద్ద శుక్రవారం కారు టైర్ పంచర్ అయ్యి రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభానికి ఢీ కొట్టింది. దీంతో స్తంభం విరిగి కారుపై పడటంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారుపైన పడిన విద్యుత్ స్తంభం

ఓటర్ల తొలగింపులో జాగ్రత్తలు అవసరం

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- పాడేరు, : పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా లోని సహాయ ఎలెక్టోరల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, మరణించిన వారి పేర్లు తొలగింపులో అత్యంత జాగ్రత్త వహించాలని, అవసరమైతే కుటుంబ సభ్యులతో పంచనామా నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు అధిక సంఖ్యలో పెండింగ్ ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్త పరిచిన కలెక్టర్ ఆదివారం లోగా సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. పోలింగ్ కేంద్రాలను త్వరగా పరిశీలించి లోటుపాట్లు తెలియజేయాలని ఆదేశించినప్పటికీ కేవలం తొమ్మిది మండలాల నుండి మాత్రమే నివేదికలు అందాయన్నారు. మిగిలిన మండలాల నుండి త్వరగా నివేదికలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రానికి రహదారి, పోలింగ్ కేంద్రానికి ర్యాంప్, విద్యుత్, తదితర సదుపాయాలు పరిశీలించి నివేదికలు అందించాలని ఆదేశించారు.

జేసీ శివ శ్రీనివాసు మాట్లాడుతూ, డబుల్ ఎంట్రీ, శాశ్వత వలసలు, జీరో డోర్ నంబర్లతో ఓటర్లు, ఒకే ఇంట్లో పది కంటే ఎక్కువ ఓటర్లను గుర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసీ, ఎలెక్టోరల్ అధికారి జే.శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, అరకు ఎలెక్టోరల్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం ఎలెక్టోరల్ అధికారి శుభం బన్సాల్ పాల్గొన్నారు.

17న గిరిజన మ్యూజియం కార్మికుల సమ్మె

సమ్మె నోటీసు ఇస్తున్న మ్యూజియం కార్మికులు

ప్రజాశక్తి- అరకులోయ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అరకులోయ గిరిజన సంస్కృతిక మ్యూజియం కార్మికులు ఈనెల 17న ఆదివారం సమ్మె చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.సుదీర్ఘకాలం నుంచి సంవత్సరాల తరబడి అరకులోయ గిరిజన సంస్కృతిక మ్యూజియం లో పనిచేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని కార్మికులు వాపోయారు. తమకు కనీస వేతనాలు అమలు చేయాలని ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం తోపాటు ఇచ్చే వేతనాలు కూడా ప్రతినెల సక్రమంగా చెల్లించకపోవడంతో సమ్మె చేయాలని నిర్ణయించుకున్నట్లు మ్యూజియం కార్మిక సంఘం నాయకులు డి.రాజు,ఎస్ రాంబాబులు తెలిపారు. ప్రతి కార్మికుడు ఆదివారం మ్యూజియం గేటుకు తాళాలు వేసి సమ్మెలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: జిల్లాలో పంచాయతీలను బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చి దిద్దటానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ సూచనల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 22 మండలాల ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు పది వేల మరుగుదొడ్ల అవసరం ఉనట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతి కార్యదర్శి, వాలంటీర్ సర్వే చేసి మరుగుదొడ్ల అవసరాన్ని గుర్తించాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను బట్టి చెల్లింపులను రెండు దశాలలో నేరుగా లబ్దిదారు ఖాతాకు జమ చేయటం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి ఆర్ డబ్ల్యు ఎస్ పర్యవేక్షక ఇంజినీర్ లీలా కృష్ణ, మండలాల నుండి ఎంపిడిఓలు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ప్రజాశక్తి -దుంబ్రిగుడ:మండలంలోని నారింజ వలసలోని అరకు-పాడేరు జాతీయ రహదారిలో ఆటోను కారు ఢీకొన్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చాపరాయి జల విహారిని తిలకించి కారులో పలువురు అరకు వెళుతున్నారు.కారు ఆటోను వెనుక నుంచి బలంగా ఢీకొంది. దీంతో ఆటో పల్టీలు కొట్టి తిరగబడింది. ఆటోలో ప్రయాణిస్తున్న అయిదుగురుతో పాటు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు సాయంతో పోలీసులు అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో తరలించారు. కారులో ఉన్న పర్యటకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులు కంద్రుం పంచాయతీ నువ్వగుడ గ్రామానికి చెందినవారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి-పాడేరు: ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం శుక్రవారం వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల వారి ఆధ్వర్యంలో ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి అభిషేక్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు గతంలో మాదిరిగా సదరం క్యాంపులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ అమలు చేయాలి

ఫుడ్ కమిటీ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి

మాట్లాడుతున్న ఫుడ్ కమిటీ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి

ప్రజాశక్తి -అనంతగిరి:ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ సక్రమంగా పాటించాలని రాష్ట్ర ఆహార చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన చిలకల గెడ్డ, కొత్తూరు కస్తూర్బా గాంధీ, శివలింగపురం బాలుర వసతి గృహాలలో సందర్శించారు. మెనూ అమలు తీరుపై అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం క్రమం తప్పకుండా అందించవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ ఏటిడబ్ల్యూ వెంకటరమణ, ఎంఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మరణం

ప్రజా ఉద్యమానికి తీరని లోటు

ప్రజాశక్తి- చింతూరు : యుటిఎఫ్ ఉద్యమ నేత, ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడం ప్రజా ఉద్యమానికి తీరని లోటని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలియజేయడానికి శిబిరం వద్దకు వచ్చిన వారు, షేక్ సాబ్జీ మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే అక్కడే సంతాప సభ ఏర్పాటు చేశారు. సాబ్జీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, ప్రజలు చేసే పోరాటానికి ఆయన ఎప్పుడూ అండగా ఉండేవారని, శాసనమండలిలో అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, సుబ్బారావు, దిలీప్ పాల్గొన్నారు.

దుంబ్రిగుడ:- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మతి చెందడం ఉద్యమానికి తీరని లోటని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బాలకృష్ణ చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మతి చెందడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో యుటిఎఫ్ నాయకులు ధర్మారావు, సమరెడ్డి. రాజు, సీసా గోపి తదితరులు ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి ఘన నివాళులు అర్పించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు శ్రీనివాసమూర్తి, తిరుపతిరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో సాబ్జి చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టి.క్రిష్ణారావు, అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు అప్పలకొండమ్మ, కృష్ణవేణి ,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రామారావు పాల్గొన్నారు.

అడ్డతీగలలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు అంగన్వాడీలు

అడ్డతీగల : షేక్ సాబ్జీ మరణం యుటిఎఫ్‌కు తీరని లోటని యుటిఎఫ్ అల్లూరు జిల్లా కార్యదర్శి తేజరావు అన్నారు. గొప్ప పోరాట యోధుడిని, నిస్వార్థ నాయకుడిని కోల్పోయామన్నారు. ఆయనకు యుటిఎఫ్ నాయకులు కుంజం శ్రీనివాస్, రాఘవులు, మంగరాజు, జెవిబి రమణమ్మ, లోకమలరత్నం, నాగ ప్రసాద్, బొంకు దొరబాబు, చిన్నారావు, యూటీఎఫ్ కార్యకర్తలు నివాళులర్పించారు.

సాబ్జీ మరణం బాధాకరం

రాజవొమ్మంగి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ మరణం అత్యంత బాధాకరమని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. శుక్రవారంస్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయన మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక లోకానికి తీరని లోటని పేర్కొన్నారు

విఆర్.పురం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ మరణ వార్త తెసిన వెంటనే విఆర్.పురంలోని అంగన్వాడీ శిబిరం వద్ద యుటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు పూనెం సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు సున్నం రంగమ్మ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, రైతు సంఘం నాయకులు వడ్లాది రమేష్, పంకు సత్తిబాబు, అంగన్వాడీలు తదితరులు సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అంగనవాడీ కార్యకర్తలు మౌనం పాటించారు..

హుకుంపేటలో సాబ్జీకి ఘన నివాళి

విఆర్.పురంలో యుటిఎఫ్, సిఐటియు నేతలు, అం గన్వాడీల నివాళి

74 మందికి ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-పాడేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో జాబ్ మేళా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.అభిషేక్ మాట్లాడుతూ, అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ జాబ్ మేళా లో 11 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళా లో 174 మంది హాజరు కాగా 74 మంది కి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ అప్ పోలిస్ అనిల్ పులిపాటి, జిల్లా ఉపాధి అధికారి సంగీత, జిల్లా నైపుణ్యాబివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ , జిల్లా నైపుణ్యావృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.

మాట్లాడుతున్న పిఒ అభిషేక్

నాలుగో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి -ఎటపాక

గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త పిలుపులో భాగంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో నాలుగో రోజుకు చేరింది. ఇందులో భాగంగా ఎటపాక మండలంలోని తపాలా ఉద్యోగులు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. శుక్రవారం ఐద్వా మండల కార్యదర్శి ఐ పద్మ, రత్తమ్మ, వీరమ్మ, జయమ్మ, మణి కుమారి తదితరులు పోస్టల్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంపల హరనాథ్, శ్రీనివాస్, వీరబాబు, షబ్బీర్, సాయిబాబు, అంజి బాబు, నాగయ్య, కుమారి, లక్సయ్య, వెంకటేష్, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు సబ్ డివిజన్లో గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగుల సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. వీరికి తెలుగుదేశం మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, బిజెపి మండల కన్వీనర్ రమణారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అల్లి శ్రీనివాసరావు, శీను బాబు, పులి వెంకట్ నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు:స్థానిక బిఆర్ అంబేద్కర్ కూడలి జంక్షన్ వద్ద తపాలా ఉద్యోగులు రిలే దీక్ష చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తపాలా ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామరావు, కేశవ, గణపతి, శివ ప్రసాద్, సావిత్రి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాకలో తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఐద్వా నాయకులు

రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఏపిలో మరో నాలుగు మాసాల్లో జరగనున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి 11 నియోజకవర్గాల సమన్వయకర్తలను మార్చిందని, 82 మంది సిటింగ్ అభ్యర్థులను మార్చాలని జగన్ నిర్ణయించుకున్నారని, ఇదంతా చూస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకున్నట్టు అర్థమవుతోందన్నారు. జగన్ సర్కారులో ప్రజాప్రతినిధులు డమ్మీలుగా మారారన్నారు. మహిళా హోం మంత్రి మాట ఎస్ఐ కూడా వినని పరిస్థితి వుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ లోపభూయిష్టంగా మారిందని తెలిపారు. విశాఖలోని రుషికొండను తవ్వేసి రూ.450 కోట్లతో ఆఫీసులు కట్టుకున్నారన్నారు. అందులో రూ.8 కోట్లు ఇస్తే గుండ్లకమ్మ రిజర్వాయర్ నిలిచేదన్నారు. రుషికొండలో నిర్మించిన రూ.450 కోట్ల పనుల్లో రూ.150 కోట్లు స్కాం జరిగిందన్నారు. అంగనవాడీ, ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కరువు, తుపాను బాధిత రైతులను ఆదుకోవడంలో సర్కారు విఫలమైందని విమర్శించారు. కెసిఆర్‌ని మించిన నియంత జగన్ అని అన్నారు. విశాఖను దోచుకోవడానికి మాత్రమే ఇక్కడ రాజధాని డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

తొలగించిన వారిని తిరిగి విధుల్లో చేర్చుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎల్ అండ్ టి అపెక్స్ లాస్టిక్స్‌లో తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మహారాణిపేటలో ఉన్న సెంట్రల్ లేబర్ కార్యాలయం ఎదుట బాధితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రగడ ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ గేడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తనను అన్యాయంగా విధుల నుంచి తొలగించారన్నారు. మొత్తం నాలుగు వందల మందికి పైగా పనిచేస్తున్న తమకు వేతనాలు నిలిపివేయడంతో ధర్నా చేపట్టగా యాజమాన్యం ఇటీవల ఐదు నెలల జీతాలు చెల్లించిందన్నారు. ఈ నేపథ్యంలో తమను స్కిల్ వర్కర్‌గా గుర్తించాలని ఆందోళన చేపట్టడంతో తనతో పాటు పి.అప్పలరాజు, జి.మురళి అనే మరో ఇద్దరిని విధుల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించిందని తెలిపారు. తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు.

జివిఎంసి స్థాయీ సంఘంలో పలు అంశాలు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జరిగింది. అజెండాలో 61 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 9 అంశాలు పొందుపరచగా అన్నీ ఆమోదం పొందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.297 లక్షల అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు, అదనపు సేవలకు, ఇతర కార్యక్రమాలకు సుమారు రూ.99 లక్షలు కేటాయింపులు చేశారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులతో పాటు జోనల్ కమిషనర్-3 విజయ లక్ష్మి, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్లు మత్స్యరాజు, రమణమూర్తి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గ్రూపు 1, 2 శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గ్రూపు 1, 2 శిక్షణ తరగతులు డాబాగార్డెన్స్‌లోని అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యాన అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయని నిర్వాహకులు డాక్టర్ జి.ప్రియాంక ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రిలిమ్స్ కోసం చరిత్ర, జాగ్రఫీ, భారతీయ సమాజం, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ చెప్పబడతాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 918886578595 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఇది అభ్యర్థులకు మంచి అవకాశమని, వినియోగించుకోవాలని కోరారు.

సిఎస్ఐఆర్ -ఐఐసిటితో గీతం అవగాహనా ఒప్పందం

ఒప్పందపత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ : సంయుక్త పరిశోధనలకుతో పరస్పర సహకారానికి దేశంలో ప్రఖ్యాత పరిశోధన సంస్థలలో ఒకటైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్-ఐఐసిటి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డి.జగదీష్ అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం, విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు ఐఐసిటి శాస్త్రవేత్తల మార్గదర్శకం వహించడం, గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు, సదస్సుల నిర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఎంఎస్‌సి, బిటెక్, ఎమ్‌టెక్ విద్యార్థులు శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడం చేయనున్నారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం గీతం పరిశోధన ప్రగతిని వివరించారు. ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాధిక, రీసెర్చి డెవలప్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో వైద్యం

జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు శ్రీభరత్

మాట్లాడుతున్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్

ప్రజాశక్తి- మధురవాడ : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి అవసరమైన అంతర్జాతీయ నైపుణ్యాలను భారతీయ వైద్యులు సాధించాలని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం సొసైటీ ఫర్ హెల్త్‌కేర్ సిమ్యులేషన్ ఆధ్వర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల, జిఎస్ఎల్ వైద్య కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదవ జాతీయ సిమ్యులేషన్ సమావేశాలను ప్రారంభించారు. విజయవంతంగా శస్త్రచికిత్సలను నిర్వహించడానికి మెడికల్ సిమ్యులేషన్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైద్యులు దీని పై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి ద్వారా నూతన వైద్య విధానాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సమావేశాలకు దేశం నలుమూల నుంచి 140 మందికి పైగా వైద్యులు హజరయ్యారు.

సొసైటీ ఫర్ హెల్త్ కేర్ సిమ్యులేషన్ జాతీయ అధ్యక్షుడు, సర్జికల్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎన్.శ్రీరామచంద్రమూర్తి, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, జిఎస్ఎల్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గన్ని సందీప్, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, డాక్టర్ ఆర్.రమణరావుాల్గొన్నారు. సమావేశాలలో మెడికల్ సిమ్యులేషన్ నిపుణులు డాక్టర్ మహలక్ష్మి, డాక్టర్ రితేజ్, డాక్టర్ ఎమ్.ఆనంద, డాక్టర్ గరిమెళ్ళ వీరభద్రం హజరై వైద్యులకు దిశ నిర్ధేశం చేశారు. సమావేశంలో భాగంగా వైద్యులకు స్థానిక మెడ్‌టెక్ జోన్‌లో వర్క్‌షాప్‌లను నిర్వహించనున్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు, లబ్ధిదారులు

ఎండియును తొలగించాలని ధర్నా

ప్రజాశక్తి -సీలేరు

జీకే వీధి మండలం గాలికొండ పంచాయితీ మొబైల్ డిస్టిబ్యూషన్ యూనిట్ (ఎండియు) దర్గ గోవింద్‌ను తక్షణమే తొలగించాలని కోరుతూ జీకే వీధి తాసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు మాట్లాడుతూ గాలికొండ పంచాయతీ పరిధిలోని రెండు డిఆర్ డిపోలు ఉండగా వీటికి సంబంధించి దుర్గా గోవిందును ప్రభుత్వం ఎండియుగా నియమించిందని తెలిపారు. రెండు నెలల నుంచి పాత్రుని గుంట, నేతమర్రి, బుగ్గురాయి మైనుకోట, గ్రామాలకు ఎండియు గోవింద బియ్యం సరఫరా చేయలేదని పేర్కొన్నారు. గాలికొండ పంచాయితీ పరిధి గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డుదారులకు గోవిందను ఎండియుగా నియమించినప్పటి నుండి ఏ నెల్లోనూ సక్రమంగా బియ్యం పంపిణీ చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం ఎండియు జాడ తెలియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయనపై అనేకసార్లు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్ని మోసం చేస్తున్న ఎండీయూ గోవింద్‌ని తక్షణమే తొలగించే విధంగా సివిల్ సప్లై అధికారులు జోక్యం చేసుకొని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అధికారులు దిగొచ్చేవరకు గాలికొండ సచివాలయం ఎదుట ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణ, హిర్మయ లబ్ధిదారులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతమ్మ స్తూపం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

సీతమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి - కూనవరం : మాజీ జెడ్‌పిటిసి సభ్యులు, మహిళా నాయకులు పాయం సీతమ్మ 13వ వర్ధంతి సందర్భంగా సీతమ్మ స్థూపం వద్ద పూనెం రామారావు సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు సీతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనొంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయం సీతమ్మ మండలానికి ఎంతో సేవ చేసారని గుర్తు చేశారు. పోడు భూములు, తునికాకు తదితర విషయాల్లో తన పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. అలాగే స్థానిక సీపీఎం కార్యాలయం ముందు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, సత్యనారాయణ, షణ్ముకేశ్వరావు, పాయం సత్యనారాయణ, బాబు బొర్రయ్య, పాయం రాజయ్య, సత్యనారాయణ, రంగమ్మ, ఎంపీటీసీ అమ్మాజి సర్పంచ్ నాగమణి, రామారావు తదితరులు పాల్గొన్నారు.